సాక్షి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 18 । జూన్ । 2023



సోమశిలలో నీటి నిల్వ

చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో శనివారం సాయంత్రానికి 34.035 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయంలో 92.677 మీటర్ల నీటిమట్టం నమోదైంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు) -	రూ.61,240
22 క్యారెట్లు ఆర్నమెంట్ (గ్రా) -	రూ.5,500
3 శాతం జీఎస్టీతో.. -	రూ.5,665
నవర (8 గ్రా) -	రూ.45,320

వాతావరణం

గరిష్టం/కనిష్టం
38.1 /33.4

శనివారం గాలిలో తేమ 46 శాతం ఉంది. ఆదివారం వాతావరణంలో మార్పులు ఉంటాయి. గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు

న్యూస్‌రీల్

క్షేత్రస్థాయిలో వెళ్లని సిబ్బందికి షోకాజ్ నోటీసులు

• డ్వామా పీడీ వెంకట్రావ్



నెల్లూరు(పొగతోట): ఉపాధి హామీ పనుల పరిశీలనకు ప్రతి రోజూ క్షేత్రస్థాయిలో వెళ్లని ఏపీఓ, ఇతర సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని డ్వామా పీడీ వెంకట్రావ్ హెచ్చరించారు. శనివారం స్థానిక డ్వామా కార్యాలయం నుంచి ఏపీడీలు, వివిధ మండలాల ఏపీఓలు, ఈసీలు, టీఏలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో పీడీ మాట్లాడారు. సిబ్బంది తప్పనిసరిగా ప్రతి రోజూ ఉదయం 7.30 గంటల లోపు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఫొటోలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. కొంతమంది ఏపీఓలు పాత ఫొటోలు అప్‌లోడ్ చేస్తూ, ఒకే పంచాయతీలో పరిశీలన చేస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉపాధి పనుల నిర్వహణలో అవినీతి అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలి

• జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ



నెల్లూరు(పొగతోట): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా కృషి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. బాపట్లలో జెడ్పీటీసీ సభ్యులకు ఈ నెల 6వ తేదీ నుంచి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం శిక్షణ కార్యక్రమాల ముగింపు సభ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యులకు ఆమె సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు.

ప్రసన్నుని హుండీల రాబడి రూ.19.74 లక్షలు

బిట్రగుంట: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండబిట్రగుంట బిలకూట క్షేత్రంలో ప్రసన్న వేంకటేశ్వరస్వామికి, అమ్మవార్లకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను దేవదాయశాఖ అధికారులు శనివారం లెక్కించారు. దేవదాయశాఖ కోవూరు ఇన్‌స్పెక్టర్ చైతన్య ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు లెక్కింపు చేపట్టగా రూ.19,74,061 రాబడి సమకూరింది. లెక్కింపు ప్రక్రియను దేవదాయశాఖ అధికారులతోపాటు పాలకమండలి సభ్యులు పర్యవేక్షించారు.

ఇద్దరు తహసీల్దార్లకు పోస్టింగ్‌లు

నెల్లూరు(దర్గామిట్ట): బాపట్ల జిల్లా నుంచి పదోన్నతిపై వచ్చిన ఇద్దరు తహసీల్దార్లకు కలెక్టర్ ఎం.హరినారాయణన్ పొదలకూరు, వరికుంటపాడులలో పోస్టింగ్ ఇస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరవసంతరావును పొదలకూరు మండల తహసీల్దార్‌గా, సయ్యద్ ఇక్బాల్‌ను వరికుంటపాడు మండల తహసీల్దార్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

రేపటి నుంచి డీఈడ్ పరీక్షలు

నెల్లూరు(టౌన్): డీఈడ్ మొదటి సెమిస్టర్ సప్లిమెంటరీ, రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు సోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు డీఈఓ గంగాభవాని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో సెమిస్టర్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. కాగా మొదటి సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24వ తేదీ వరకు, రెండో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 22వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు.

పచ్చ రాబందులు



- కండలేరు ముంపు గ్రామం పెరంకొండనూ వదలని టీడీపీ నేతలు
- ముంపు పరిహారం పంపిణీలో భారీగా అక్రమాలు
- టీడీపీ హయాంలో రూ.33 కోట్లకు పైగా నిధులు పక్కదారి
- అవినీతి సొమ్మును పంచుకున్న పచ్చ నేతలు, న్యాయవాది
- అక్రమాలపై జేసీతో విచారణ
- ఐఏఎస్ అధికారి పాత్ర ఉన్నట్లు గుర్తింపు
- త్వరలోనే అక్రమార్కులపై చర్యలు



కలువాయి మండలంలోని ముంపు గ్రామం పెరంకొండ వ్యూ (ఫైల్)

కండలేరు ముంపు గ్రామం పెరంకొండ టీడీపీ నేతల అక్రమాలకు వేదికగా మారింది. గత టీడీపీ ప్రభుత్వంలో అప్పటి ప్రభుత్వ పెద్దలు, నేతలు ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టారు. అధికారులను భయపెట్టి వారిని అవినీతి, అక్రమాల్లో భాగస్వాములను చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముంపు గ్రామానికి పరిహారం పంపిణీలో జరిగిన అక్రమాలపై దృష్టి సారించింది. ఈ వ్యవహారంలో భాగస్వాములైన వారిపై చర్యలు తీసుకునేందుకు జాయింట్ కలెక్టర్‌తో విచారణ జరిపి నివేదికను సిద్ధం చేసింది. త్వరలో అక్రమార్కులపై చర్యలు తీసుకోనుంది.

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: కండలేరు జలాశయంలో 68.200 టీఎంసీల నీటిని నిల్వ చేస్తే కలువాయి మండలంలోని పెరంకొండ గ్రామం ముంపునకు గురవుతుందని, ఆ గ్రామాన్ని ఖాళీ చేయించాలని అప్పట్లో అధికారులు నిర్ణయించారు. ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజల ఇళ్లు, భూములను భూసేకరణ చట్టం కింద సేకరించాలని నిర్ణయించారు. 2015–16 సంవత్సరంలో ఈ ప్రక్రియకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతోపాటు గ్రామంలో నిర్మాణాలన్నింటికీ రూ.94 కోట్ల వరకు పరిహారం కింద చెల్లించారు. అక్రమార్కులు, అధికారులతో కుమ్మక్కై కేవలం పరిహారం పొందేందుకు నూతనంగా అక్రమ నిర్మాణాలు చేపట్టడంతోపాటు వాటిని రికార్డుల్లోకి ఎక్కించారు. గ్రామంలో భూసేకరణకు ముందు 200 ఇళ్లు ఉంటే.. భూసేకరణ నాటికి ఆ సంఖ్య 420 ఇళ్లకు చేరింది. పూరిళ్లకు, రేకుల పంచలకు వాస్తవానికి భిన్నంగా భారీగా పరిహారం అందేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఒక ఇంటికి రూ.89 లక్షలకు పైగా పరిహారం అందించారంటే ఏ స్థాయిలో అవినీతి జరిగిందో స్పష్టమవుతోంది. లేని పూరి గుడిసెకు ఏకంగా రూ.25 లక్షల వరకు పరిహారం అందింది. 2017–19లో అవార్డును పాస్ చేశారు. ఈ అవార్డులో నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిర్మాణాల కన్నా ఎక్కువగా వచ్చి చేరినట్లు తెలుస్తోంది. పసుపు నేతలు, దళారులు, అధికారులు కుమ్మక్కై లేని ఇళ్లను ఉన్నట్లుగా చూపడం, కేవలం పరిహారం కాజేసేందుకే నూతనంగా నిర్మించిన వాటికీ చోటు కల్పించడం జరిగింది. దీంతో వాస్తవంగా నిర్మాణాలకు రూ.26 కోట్లు పరిహారంగా చెల్లించాల్సి ఉండగా.. సుమారు రూ.59 కోట్లు చెల్లించినట్లు తెలిసింది.



కండలేరు జలాశయం

టీడీపీ హయాంలోనే..

పెరంకొండ ముంపు గ్రామానికి పరిహారం చెల్లింపునకు సంబంధించి టీడీపీ హయాంలోనే అక్రమాలకు పునాది వేశారు. అప్పటి నుంచే పరిహారం పంపిణీ జాబితాలో తప్పులు నింపారు. పరిహారం నిధుల దుర్వినియోగానికి అవినీతి అధికారులు, పసుపు దళారులే కారణమన్న విమర్శలు వినిపించాయి. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో గత కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు జేసీ కూర్మనాథ్‌కు తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ బాధ్యతలను అప్పగించి విచారణకు ఆదేశించారు. విచారణ ప్రారంభించిన ఆయన స్వయంగా గ్రామానికి వెళ్లి ఇళ్లను పరిశీలించారు. అక్రమాలు జరిగాయని నిర్ధారించుకుని పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు. ఆర్‌అండ్‌బీ, ల్యాండ్స్, సర్వే శాఖల అధికారులను బృందాలుగా ఏర్పాటు చేసి విచారణ సాగించారు. ఈ విచారణలో పలు అక్రమాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.

ఐఏఎస్ అధికారి పాత్ర

పెరంకొండ పరిహారం అక్రమాల వెనుక ఓ ఐఏఎస్ అధికారి పాత్ర ఉన్నట్లు గుర్తించారు. ఆర్‌అండ్‌ఆర్ విభాగంలో కీలక అధికారిగా పనిచేస్తున్న సమయంలో ఈ అక్రమాలకు సహకారం అందించారని విచారణలో వెల్లడైంది.

విచారణ పూర్తి

జేసీ కూర్మనాథ్ ఆధ్వర్యంలో పెరంకొండ ముంపు పరిహారం వ్యవహారంలో విచారణ పూర్తయింది. నివేదికకు సంబంధించి కలెక్టర్ ఎం.హరినారాయణన్‌కు ప్రాథమిక సమాచారం అందజేశారు. విచారణలో భారీగా అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. దాదాపు రూ.33 కోట్ల నిధులు దుర్వినియోగం చేసినట్లు నిర్ధారించారు. త్వరలోనే ఆ నివేదికను ప్రభుత్వానికి పంపి తదుపరి చర్యలకు సిఫార్సు చేయనున్నారు. అక్రమాల్లో భాగస్వాములైన అధికారులు, పసుపు దళారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. వారి ఆస్తులను కూడా సీజ్ చేసే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ఇప్పటికే చవటపల్లి రిజర్వాయర్ వ్యవహారంలో ముగ్గురు తహసీల్దార్లు, ఒక ఆర్‌ఐ, ఒక వీఆర్వో సస్పెండ్ కావడం, పెరంకొండ ముంపు పరిహారం విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉండడంతో పాత్రధారులు, సూత్రధారులు భయాందోళన చెందుతున్నట్లు సమాచారం.

ఒకే ఖాతాలోకి మళ్లిన భారీ నగదు

పెరంకొండ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి పరిహారం పొందిన వ్యక్తులు నెల్లూరు ఆర్టీసీ ప్రధాన బస్టాండ్ సమీపంలోని ఒక ప్రైవేట్ బ్యాంకులో 236 ఖాతాలను ఒకేసారి తెరిచారు. దీంతో అధికారులకు అనుమానం వచ్చి బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించేందుకు ప్రయత్నించారు. ఖాతాదారుల వివరాలు అందజేసేందుకు బ్యాంకు అధికారులు తొలుత నిరాకరించగా, వారిపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించడంతో వివరాలు అందజేశారు. ఈ ఖాతాల్లో జమ అయిన మొత్తంలో దాదాపు 25 శాతం నగదును ఓ అడ్వకేట్‌కు చెందిన ఖాతాకు జమ చేసినట్లు సమాచారం. సదరు అడ్వకేట్ గ్రామంలోని టీడీపీ నేతలతో ఒప్పందం కుదుర్చుకుని అక్రమమార్గంలో పరిహారం ఇప్పించినట్లు తెలిసింది. సహకరించిన అధికారులకు నగలు, నగదు కానుకగా ఇచ్చినట్లు సమాచారం.

త్వరలోనే చర్యలు

పెరంకొండ ముంపు పరిహారం అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదికను సిద్ధం చేశాం. నివేదిక సారాంశం కలెక్టర్‌కు అందించాం. పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్‌కు అందించి ప్రభుత్వ ఆదేశాలతో అక్రమార్కులపై చర్యలు తీసుకుంటాం. అతి త్వరలోనే అక్రమార్కులపై చర్యలు ఉంటాయి. దుర్వినియోగం అయిన సొమ్ము భారీ మొత్తంలో ఉంది.

– కూర్మనాథ్, జాయింట్ కలెక్టర్, నెల్లూరు

ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదగాలి



'జగనన్న ఆణిముత్యాలు'గా నిలిచిన విద్యార్థులను సత్కరించిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ హరినారాయణన్, ఎమ్మెల్సీ పి.చంద్రశేఖర్‌రెడ్డి

• 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): విద్యార్థులకు విద్యతోపాటు విలువలు ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి ప్రణాళిక, సన్నద్ధత, అభిరుచి, అంకితభావం, పరిపూర్ణత అనే ఐదు అంశాలను తప్పకుండా పాటించి తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతస్థాయికి ఎదగాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో శనివారం నిర్వహించిన 'జగనన్న ఆణిముత్యాలు' జిల్లాస్థాయి కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, కలెక్టర్ ఎం.హరినారాయణన్‌తో కలిసి మంత్రి కాకాణి పాల్గొన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పదో తరగతి, ఇంటర్మీడియట్‌లలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. విద్యావ్యవస్థలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కలెక్టర్ ఎం.హరినారాయణన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, తల్లిదండ్రులు ఎంత కష్టం వచ్చినా తమ పిల్లలను బడికి పంపాలని సూచించారు. ఎమ్మెల్సీ పి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. అనంతరం జిల్లాలోని జెడ్పీ, గురుకుల పాఠశాలల్లో పదోతరగతి, ఇంటర్మీడియట్‌లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మెడల్స్‌తో సత్కరించి సర్టిఫికెట్లు, నగదు పురస్కారాలను అందించారు. విద్యార్థుల తల్లిదండ్రులను, గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీఈఓ గంగాభవాని, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, ఐటీడీఏ పీఓ మందా రాణి, వివిధ పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చాలా సంతోషంగా ఉంది



మా పాఠశాల అధ్యాపకుల సహకారంతో 593మార్కులతో నేను జిల్లాలో టాపర్‌గా నిలిచాను. మా తల్లిదండ్రులను, నన్ను ప్రత్యేకంగా అభినందించి రూ.50 వేల నగదు పురస్కారాన్ని అందించిన జగన్ సార్‌కి చాలా థ్యాంక్స్. నాకు చాలా సంతోషంగా ఉంది.

– గోకుల కృష్ణారెడ్డి, కేఎన్‌ఆర్ మున్సిపల్ హైస్కూల్, నెల్లూరు

ఇంటర్మీడియట్‌లోనూ టాపర్‌గా నిలుస్తా



సీఎం జగన్ సార్ ఇచ్చిన స్ఫూర్తితో ఇంటర్మీడియట్‌లో కూడా మంచి మార్కులు సాధించి టాపర్‌గా నిలుస్తాను. మాలాంటి పేద విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న సీం జగన్ సార్‌కి మా విద్యార్థుల తరపున చాలా థ్యాంక్స్.

– పి.శ్రావణి, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హైస్కూల్, పెద్దపవని

తమిళ కేటుగాళ్లు.. పక్కా స్కెచ్

- చెత్త కాగితాలు ఏరుకుంటూ ఇళ్లలో దూరి..
- ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో దోపిడీలు
- ఇనుపరాడ్డే ఆయుధం
- పోలీసుల అదుపులో ముగ్గురు యువకులు
- ముగ్గురూ బాలనేరస్తులే
- భారీగా బంగారం, వెండి, నగదు పట్టివేత
- కేసును ఛేదించిన సింగరాయకొండ పోలీసులు

తమిళనాడుకు చెందిన ముగ్గురు యువకులు.. గతంలో బాలనేరస్తులు. అడపాదడపా దొంగతనాలు చేస్తూ జైలుకు వెళ్లారు. ఆ సమయంలో వారి మధ్య స్నేహం ఏర్పడింది. చిత్తు కాగితాలు ఏరుకుంటున్నట్టు నటిస్తూ చోరీలకు స్కెచ్ వేయడం.. కేవలం ఇనుపరాడ్డునే ఆయుధంగా ఉపయోగించుకుని ఇళ్లను కొల్లగొట్టేయడంలో ఆరితేరారు. ఎవరూ గుర్తించకుండా బైక్‌లపై హెల్మెట్లతో సంచరిస్తున్న ఈ గజదొంగలు.. సినీ ఫక్కీలో చోరీలకు తెగబడుతూ మూడు జిల్లాల పోలీసులను ముప్పతిప్పలు పెట్టారు. అన్నీ భారీ దొంగతనాలే.. చివరకు సింగరాయకొండలో ఓ ఉపాధ్యాయుడి ఇంట్లో చేసిన చోరీ వీరి ఆచూకీని పట్టించింది. పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఈ ముగ్గురినీ అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు వెల్లడించిన విషయాలు విని పోలీసులే విస్తుపోయారు.

సింగరాయకొండ: కొద్దిరోజులుగా నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఓ ముఠా చోరీలకు పాల్పడుతూ పోలీసులకు నిద్రలేని రాత్రులను మిగిల్చింది. రాత్రీపగలు తేడా లేకుండా జరుగుతున్న దొంగతనాలు, నెల్లూరు, ఒంగోలు, సింగరాయకొండ, గూడూరు– సూళ్లూరుపేట మధ్య జాతీయ రహదారిపై వరుస దోపిడీలను జిల్లా పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఎస్పీ మల్లికా గర్గ్ ఆదేశాల మేరకు డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి పర్యవేక్షణలో సింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్ ఆధ్వర్యంలో రెండు బృందాలు దొంగల పనిపట్టేందుకు రంగంలోకి దిగాయి. సీసీ టీవీ ఫుటేజీల ఆధారంగా సాగిన దర్యాప్తులో దోపిడీకి పాల్పడింది ముగ్గురు యువకులని గుర్తించారు. తమిళనాడు గుమ్మడిపూండి సమీపంలో స్మగ్లర్లకు కేంద్రంగా ఉండే మింజూరు ప్రాంతానికి చెందిన వారుగా తెలుసుకుని వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి.

జైల్లో స్నేహం

తమిళనాడు గుమ్మడిపూండి చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన యువకులు చిన్నప్పుడు చిత్తు కాగితాలు ఏరుకుంటూ అడపాదడపా నేరాలకు పాల్పడేవారు. వీరు బాలనేరస్తులుగా జైలు జీవితం గడిపారు. ఆ సమయంలో ముగ్గురు యువకులు స్నేహితులయ్యారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత రెండు మూడేళ్లపాటు ఎలాంటి దొంగతనాలకు పాల్పడకుండా పోలీసుల దృష్టిలో మంచివారుగా ముద్ర వేసుకున్నారు. పోలీసులు పట్టించుకోవడం మానేశారని నిర్ధారించుకున్న యువకులు చోరీలకు పథక రచన చేశారు. తమిళనాడులో కాకుండా పొరుగు రాష్ట్రం ఆంధ్రాలో చోరీలకు పాల్పడితే తమిళ పోలీసులకు అనుమానం రాదని భావించారు.



సింగరాయకొండ చోరీతో పోలీసులు అప్రమత్తం

సింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు పంచాయతీ విద్యానగర్‌లో నివసిస్తున్న ఉపాధ్యాయ దంపతుల ఇంట్లో పట్టపగలే ఈ నెల 12వ తేదీన ముగ్గురు యువకులు సుమారు 36 సవర్ల బంగారం, అర కేజీ వెండిని అపహరించారు. బాధితురాలి కళ్ల ముందు నుంచే బైక్‌పై ఉడాయించిన ఆ ముగ్గురు దొంగలు సీసీ టీవీ ఫుటేజ్‌లో అడ్డంగా దొరికారు. జాతీయ రహదారిపై నెల్లూరు వైపు వెళ్లినట్లు నిర్ధారించుకున్న సింగరాయకొండ పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. నెల్లూరు మీదుగా తిరుపతి జిల్లా తడ చెక్‌పోస్టు దాటి తమిళనాడు రాష్ట్రంలోకి ప్రవేశించిన ముగ్గురిలో ఒకరు మింజూరు వద్ద దిగిపోగా, మరో ఇద్దరు ముందుకెళ్లారు. అక్కడి పోలీస్‌స్టేషన్‌లో విచారించి ముగ్గురూ పాత నేరస్తులేనని నిర్ధారించుకున్న జిల్లా పోలీసులు.. వలపన్ని వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. వాస్తవానికి మింజూరు ప్రాంతం స్మగ్లర్లు, దొంగలకు అడ్డా. అసాంఘిక కార్యకలాపాలకు ఈ ప్రాంతం పెట్టింది పేరు. అంతేకాక కొంత మంది యువకులను మత్తుమందుకు బానిసలను చేసి పెట్టుబడి పెట్టి మరీ దొంగతనాలు చేయిస్తుంటారు.

దోపిడీలకు పక్కా స్కెచ్

వీరు చోరీకి రెక్కీ చేశారంటే విజయవంతంగా పని ముగించుకుని తిరిగెళ్లాల్సిందే. ఆ విధంగా ఉంటుంది వీరి స్కెచ్. దోపిడీకి నిర్ణయించుకున్న ప్రాంతంలో వీరు ముందుగా బైక్ చోరీ చేసి దాని కండిషన్ పరీక్షించుకుంటారు. పని పూర్తయిన తర్వాత ఆ బైక్‌ను ఎక్కడో ఒకచోట వదిలేసి పరారవుతారు. చోరీలకు పాల్పడిన ప్రతి చోటా ప్రత్యేకంగా తయారు చేసుకున్న ఇనుపరాడ్‌ను మాత్రమే వాడారు. తమ ఆనవాలు గుర్తించకుండా హెల్మెట్లు వాడుతూ జాగ్రత్త పడ్డారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసై తాము దోచుకున్న బంగారాన్ని అతి తక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటారని పోలీసు వర్గాలు తెలియజేస్తున్నాయి.

చోరీలు ఇలా..

నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో జరిగిన పలు భారీ చోరీల్లో వీరి హస్తం ఉంది. ఒంగోలు తాలూకా పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆశ్రమం వద్ద, టీచర్స్ కాలనీలో జరిగిన రెండు భారీ దొంగతనాలు, ఒంగోలు ఒన్‌టౌన్ పరిధిలో ఒకటి, తిరుపతి జిల్లా నగరి, నెల్లూరు నగరం, కొడవలూరు, గూడూరు–సూళ్లూరుపేట మధ్యలో జాతీయ రహదారిపై పలు దొంగతనాలు, సింగరాయకొండలో ఈ నెల 12వ తేదీన ఉపాధ్యాయ దంపతుల ఇల్లు, మూలగుంటపాడులోని రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి గృహంలో జరిగిన చోరీలు వీరే చేసినట్లు సమాచారం. అంతేకాక సింగరాయకొండలోని పట్టాభివారి వీధిలో సాంబిరెడ్డి ఇంట్లో చోరీకి పాల్పడిన దొంగలు కూడా దొరికారని, సొత్తు రికవరీ చేసే పనిలో పోలీసులు ఉన్నారని విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం

• ఎస్పీ కే తిరుమలేశ్వరరెడ్డి



నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కే తిరుమలేశ్వరరెడ్డి

నెల్లూరు(క్రైమ్): మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఎస్పీ కే తిరుమలేశ్వరరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల విక్రయాలపై నిఘా పెంచడంతో పాటు వాటి వినియోగాన్ని పూర్తిస్థాయిలో కట్టడి చేయాలన్నారు. విద్యా సంస్థలు ప్రారంభమైన దృష్ట్యా మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఏఎస్పీ డీ హిమవతి జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై నమోదు చేసిన కేసులు, అరెస్టుల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.మత్తు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, సేవనంపై ప్రజలు 14500టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

మిస్సింగ్ కేసులను త్వరితగతిన ఛేదించాలి

ఏహెచ్‌టీయూను సమన్వయం చేసుకుని మిస్సింగ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని ఎస్పీ కే తిరుమలేశ్వరరెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. వారంలోపు కేసుల్లో పురోగతి చూపాలని, జాప్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం ఆయన పోలీసు కార్యాలయం నుంచి జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని పోలీసుస్టేషన్లలో నమోదైన మిస్సింగ్, ఎర్రచందనం కేసులు, లోక్ అదాలత్, ఓరల్ ఎంక్వయిరీ పెండెన్సీపై సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మహిళలు, బాలికలు, వృద్ధుల మిస్సింగ్ కేసులపై వెంటనే స్పందించి వెంటనే ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక బృందాలతో సాంకేతికత ఆధారంగా మిస్సింగ్ కేసులను త్వరగా ఛేదించి బాధిత కుటుంబాల్లో తిరిగి ఆనందాన్ని నింపాలన్నారు. మిస్సింగ్ కేసులను ఛేదించిన సిబ్బందికి ప్రత్యేకంగా రివార్డులు అందజేస్తామని ప్రకటించారు. ఈ సమావేశాల్లో ఈఎస్ రవికుమార్, ఏఈఎస్ కృష్ణకిశోర్‌రెడ్డి, జేడీ అగ్రికల్చర్ సుధాకర్‌రాజు, ఆత్మకూరు, కావలి ఆర్డీఓలు కరుణకుమారి, శీనునాయక్, డీఈఓ, డీఎంఅండ్‌హెచ్‌ఓ, డ్రగ్స్, ఇంటెలిజెన్స్, కోస్టుగార్డు, అటవీశాఖల అధికారులు, డీఎస్పీలు, సెబ్ ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

పవన్‌ది వారాహి కాదు నారాహి యాత్ర

• కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రసన్న

ఇందుకూరుపేట: పవన్ కళ్యాణ్ నిరంతరం చంద్రబాబు గెలుపు కోసమే ఆరాటపడుతున్నారని, ఆయన తన యాత్రకు వారాహికి బదులు నారాహి అని పెట్టుకుంటే బాగుంటుందని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విమర్శించారు. ఇందుకూరుపేటలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ మతిభ్రమించి ఏదేదో మాట్లాడుతున్నారని, గంట గంటకు మాటలు మారుస్తూ ఊసరవెల్లిలా మారిపోతున్నారన్నారు. ఆయన చంద్రబాబు ప్యాకేజీలకు అమ్ముడుపోయి తెలంగాణ నుంచి ఆంధ్రాకు చుట్టపు చూపుగా వచ్చి తమ ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారన్నారు. వైఎస్సార్‌సీపీని గూండాల పార్టీ అని సంస్కారహీనుడైన నాలుగు వివాహాలు చేసుకున్న పవన్ మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. కాపు నాయకుడు రంగాను హత్య చేయించిన చంద్రబాబు కాళ్లు పట్టుకుని ఆయనకు మద్దతు ఇవ్వాలని కాపులను కోరుతున్నారన్నారు. పవన్‌ను నమ్మే స్థితిలో కాపు సామాజిక వర్గం లేదన్నారు. వారాహిపైన చేరి పిచ్చిపట్టినట్లుగా మాట్లాడుతున్న పవన్‌ను విశాఖపట్నం మెంటల్ ఆస్పత్రి లేదా హైదరాబాద్‌లోని యర్రగడ్డ ఆస్పత్రిలో గాని చేర్పించాలన్నారు. వారాహి దిగి ప్రజల్లోకి వస్తే తమ ప్రభుత్వం చేసిన సంక్షేమం తెలుస్తుందన్నారు. వారాహిలో కూర్చుని నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించబోమన్నారు. చంద్రబాబు తన సామాజిక వర్గాన్ని తప్ప ఏనాడు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ పనిచేస్తుంటే తప్పుడు ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పవన్‌కళ్యాణ్ ఇప్పటికైనా చంద్రబాబు ముసుగు తీయాలన్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, ఏపీడీఎల్‌ఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, డీసీఎంఎస్ డైరెక్టర్ గునపాటి సురేష్‌రెడ్డి, వేళ్ల భాను చంద్రశేఖర్, గురజాల జ్ఞానస్వరూప్, తదితరులు ఉన్నారు.

ఆహార వ్యర్థాలు తిని నాలుగు గేదెలు మృతి

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): లోకేశ్ యువగళం పాదయాత్రలో భాగంగా ఈ నెల 13న మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లి మజరా గ్రామమైన అనంతపురంలో టీడీపీ నాయకుడు పాశెం పోలయ్యకు చెందిన పొలంలో విడిది చేశారు. రెండ్రోజుల పాటు అక్కడికి వచ్చిన వారు మిగిలిన ఆహార పదార్థాలను పరిసరాల్లో పడేశారు. ఈ ఆహార వ్యర్థాలను గ్రామానికి చెందిన గేదెలు తిని శనివారం తీవ్రఅస్వస్థతకు గురయ్యాయి. రైతులు ఇరుపోతు శ్రీనివాసులు, పోలయ్య, తదితరులకు చెందిన నాలుగు గేదెలు చనిపోయాయి. మరో రెండు గేదెలు ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు గేదెల యజమానులు తెలిపారు. యువగళం పాదయాత్ర తమ బతుకుదెరువుగా ఉన్న గేదెల పాలిట యమపాశమైందని బాధితులు వాపోయారు.

ఓపెన్ వర్సిటీకి దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (టౌన్): డా.బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి బీఏ, బీకాం, బీఎస్సీ, ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఎంబీఏ కోర్సుల ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ వర్సిటీ రీజనల్ కోఆర్డినేటర్ పిచ్చయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు www.braouonine.inలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ నెల 30లోగా స్టడీ సెంటర్‌లో సర్టిఫికెట్ల పరిశీలనను పూర్తిచేసుకుని ఆన్‌లైన్‌లో అడ్మిషన్ ఫీజు చెల్లించాలన్నారు. ఈ నెల 20 నుంచి సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 73829 29611 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

21న ఆల్ ఇండియా క్విజ్ పోటీలు

నెల్లూరు (టౌన్): ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల్లో 8 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఈ నెల 21వ మండల స్థాయిలో ఆల్ ఇండియా క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు క్విజ్ పోటీల్లో తప్పనిసరిగా పాల్గొనేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. మండల స్థాయి విజేతలకు ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.4వేలు, తృతీయ బహుమతి రూ.3వేలు అందజేయనున్నట్లు వెల్లడించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు ఈ నెల 28న జిల్లాస్థాయిలో క్విజ్ పోటీలు ఉంటాయని తెలిపారు. జిల్లాస్థాయి విజేతలను రాష్ట్ర, రాష్ట్రస్థాయి విజేతలను జాతీయ స్థాయి పోటీలకు పంపుతామని వివరించారు.

అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు

• డ్రైవర్ మృతి



కాలువలో బోల్తాపడిన కారు

బుచ్చిరెడ్డిపాళెం: కారు అదుపుతప్పి చెట్టును ఢీకొని పక్కనే ఉన్న కాలువలో బోల్తా పడడంతో డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని పల్లాప్రోలు వద్ద శనివారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. వింజమూరుకు చెందిన షేక్ మస్తాన్(55) ఆర్టీసీ డ్రైవర్. ఆయన బుచ్చిరెడ్డిపాళెంలో ని వడ్డీపాళెంలో ఉంటున్న తన బంధువుల ఇంటికి కారులో వస్తున్నాడు. ఈ క్రమంలో పల్లప్రోలు వద్ద కారు అదుపుతప్పి చెట్టును ఢీకొని పక్కనే ఉన్న కాలువలో బోల్తాపడడంతో మస్తాన్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడ్ని 108 వాహనంలో బుచ్చిరెడ్డిపాళెం సీహెచ్‌సీకు తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 176
లేయర్ (లైవ్)	: 108
బ్రాయిలర్ చికెన్	: 296
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 326
లేయర్ చికెన్	: 184

జనరల్ మేనేజర్ వారి కార్యాలయము

ఆం.ప్ర.రాజీవ్‌స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్, కొత్తూరు, పొదలకూరు రోడ్, నెల్లూరు సిటీ.

Notification No.8-Misc/AUCTION/GM/APRSCL/NLR/2023 Dated : 17-06-2023

ప్రకటన

నెల్లూరు జిల్లా, నెల్లూరు సిటీ, కొత్తూరులోని "సుమపల్లి" టౌన్‌షిప్ నందు గల ఆం.ప్ర. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు చెందిన 524 ఖాళీ స్థలములను మరియు 530 అసంపూర్తిత కట్టడాలను "ఎలా ఉన్నవి అలా ఉన్నట్లుగానే" సుమపల్లి టౌన్‌షిప్‌లోని జనరల్ మేనేజర్ వారి కార్యాలయము నందు ఈ క్రింది సూచించిన తేదీలలో ఉదయం 11:00 గంటలకు టెండర్ కమ్ బహిరంగ వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించినారు. టెండర్ కమ్ బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు ఖాళీ స్థలములకు మరియు అసంపూర్తిత కట్టడాలకు రూ. 50,000/- చొప్పున ధరావత్తు సొమ్ముగా (EMD) గా GENERAL MANAGER (Projects), APRSCL, NELLORE వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ తీసి వేలము సమయమునకు ముందుగా, వేలము దరఖాస్తుతో జత చేసి ఇవ్వవలయును. నియమ నిబంధనములకు మరియు ఇతర వివరములు సుమపల్లి టౌన్‌షిప్ లోని జనరల్ మేనేజర్ వారి కార్యాలయం నుండి పొందవచ్చును.

వేలం నిర్వహించు తేదీలు

05-07-2023	06-09-2023	25-10-2023	11-12-2023	29-01-2024	11-03-2024
15-07-2023	14-09-2023	02-11-2023	18-12-2023	05-02-2024	18-03-2024
04-08-2023	22-09-2023	10-11-2023	26-12-2023	12-02-2024	25-03-2024
14-08-2023	30-09-2023	18-11-2023	08-01-2024	19-02-2024	08-04-2024
24-08-2023	09-10-2023	27-11-2023	17-01-2024	26-02-2024	15-04-2024
31-08-2023	17-10-2023	04-12-2023	22-01-2024	04-03-2024	22-04-2024

General Manager : 99085 23084
Asst. General Manager : 79953 70356
Work Inspectors : 95737 17015, 94403 09288

సం/- జనరల్ మేనేజర్
APRSCL, నెల్లూరు

ఐటీఐల్లో 113 మందికి సీట్లు కేటాయింపు

నెల్లూరు (టౌన్): జిల్లాలోని ఐటీఐల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. నెల్లూరులోని వెంకటేశ్వరపురం ప్రభుత్వ బాలుర ఐటీఐలో జరిగిన కౌన్సెలింగ్‌కు 279 మంది విద్యార్థులకు గానూ 120 మంది హాజరయ్యారు. విద్యార్థుల ధ్రువీకరణపత్రాలను పరిశీలించి 113 మందికి సీట్లు కేటాయించారు. ఐటీఐ ప్రిన్సిపల్ శ్రీధర్‌రెడ్డి కౌన్సెలింగ్ కన్వీనర్‌గా వ్యవహరించారు.



పొదలకూరు నిమ్మధరలు (కిలో)
పెద్దవి : రూ.35
సన్నవి : రూ.20
పండ్లు : రూ.7

సండే క్లాసిఫైడ్స్ — సాక్షి



AUTO MOBILES

VEHICLE FOR SALE

■ MDH Renault కడప, నెల్లూరు & తిరుపతి షోరూం నందు డెమో కొరకు ఉపయోగించిన గుడ్ కండీషన్‌లో ఉన్న 2022మోడల్ వాహనా లుఓక్స్చేంజి వాహనాలు అమ్మకానికి ఉంచడమైనది. ఫోన్ : 8374644707, 8106093265 [H-780874]

EDUCATION

■ 10th/Inter/BA,B.Com,B.Sc, BBA, BCA, B.Lis, MA,M.Com,M.Sc,MCA,MBA, M.Lis, Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D, BNYS, BPT పూర్తి చేసుకోవచ్చు. ✆ 9030030125. [T-4368]

COACHING

■ Coastal Computers: New Batch Starts. MS Office, Tally, C, C++, AUTOCAD and DTP. Further Details Contact: 94404 16668. [NA-5176]

■ Coastal Coaching: Maths, Physics, Chemistry, Hindi, English, Accounts special Coaching for E-Stechno Olympiad. Further Details Contact : 94404 16668. [NA-5175]

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629 [T-4365]

DISTANCE EDUCATION

■ BA,B.Com,B.Sc,MA,MJMC,M.Com,M.Sc & పై ఏదైనా కోర్స్ చేస్తూ ఆసక్తి కల్గిన పని శిక్షణ కాలంలో నెలకు రూ.8,000–20,000.అర్హత కల్గిన వారు పొందే అవకాశం కలదు. 9030030126. [T-4367]

REAL ESTATE

■ 7.50 లక్షల నుండి 12.50 లక్షల వరకు నుడా అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్ : 99630 01803. [N-1189481]

■ నెల్లూరు వెంకటాచలం హైవేకి నుడ అప్రూవల్ వెంచర్ నందు 50 శాతం కట్టిన వారికి స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు. 36 నెలలు. 22వేలు EMI కలదు. బ్యాంక్ లోన్ కలదు. 89198 65981. [NA-10319]

■ స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడులోని శ్రీగిరి, రాజ్యలక్ష్మీ, వెంకటరమణ, వసుధ, RK, విజయలక్ష్మీ, కావేరి, సిరి లేఅవుట్లలోని ప్లాట్లు కొన/ అమ్మబడును. సెల్: 98494 89529. [NA-5679]

■ శ్రీనివాస కన్సల్టెన్సీ : వసుధ, RK, MK, హనుమగిరి, విజయలక్ష్మీ, మహావీర్, క్రిష్ణవేణి, త్రివేణి, ప్రశాంతి,పార్థ,జనచైతన్య,అపోలో,ఆదిత్య, ద్వారకామయిలలోప్లాట్లు కొనబడును. 90004 34754. [NA-22169]

BUILDING CONSRUCTION

■ చిల్డ్రన్స్ పార్క్ దగ్గరలో జగదీష్‌నగర్ లోపల 20 అం॥ స్థలంలో ఇండిపెండెంట్ డూప్లెక్స్ ఇల్లు కట్టించి ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 70362 31356. [NA-22215]

FLAT FOR SALE

■ Newly Constructed 2BHK Flats for sale in Iskon city Nellore, Ready to move, Loan facility. Owner 8142961601 [WB-9987]

■ మాగుంట లేఅవుట్ నందు 2BHK ఫ్లాట్ అమ్మబడును. తూర్పు ఫేసింగ్. వివరాలకు సంప్రదించండి: 99487 87171, 90106 84970. [N-1189721]

■ పాత వేదాయపాళెంలో సెమి ఇండిపెండెంట్ అపార్ట్‌మెంట్ 14 అం॥కట్టుబడి, 1000sft, 2BHK ఫ్లాట్ అమ్మకం. మార్బుల్ ఫ్లోర్, లిఫ్ట్, తూర్పు వాకిలి, లోను వసతి కలదు. 94444 43590. [NA-22220]

■ నెల్లూరు పొదలకూరు రోడ్డు నిప్పో సెంటర్‌లో సాయిబాబా గుడి ఎదురు స్ట్రీట్‌లో Pride Constructons వారు నిర్మిస్తున్న Pride Avenue అపార్ట్‌మెంట్ Ready for Occupation 3BHK, 2 BHK Flats Sales కు కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్: 94402 76429, 72076 10944. [NA-22224]

FOR SALE

■ Property For Sale In Veday palem near More Super market, Savitri Nagar, 33 1/4 Ankanams with construction. Please call 8121255581 [WB-8373]

HOUSE FOR SALE

■ కొత్త ఇల్లు అమ్మకం: 35 అం॥ స్థలంలో 14.5 అం॥ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు 7.5 అం॥ కార్ పార్కింగ్ రెండు షాపులు మొత్తంగా అమ్మబడును. ఓంనగర్, ముత్తుకూరు. 8008361704. [NA-5700]

■ నెల్లూరు ఫత్తేఖాన్‌పేట పెండెం వారి వీధిలో W-23-1-69 క్రింది 3రూములు, పైన 2 రూములు గల 7 1/2 అం॥ల మిద్దె ఇల్లు అమ్మబడును. సంప్ర : 95154 76145. [NA-22219]

■ నెల్లూరు - మైపాడు రోడ్డు మెయిన్ రోడ్డుకి 22 అం.స్థలం, 18 అం.కట్టుబడి ఇల్లు కట్టించి ఇవ్వబడును. రేటు: 39.9 లక్షలు. నివాసయోగ్యం. ప్రశాంత వాతావరణం. సెల్: 63004 37419. [NA-22211]

LAND FOR SALE

■ For Sale 163 Acres Single-bit Prime Land, Clear Title, Road-Facing, Close to Vijayawada - Nagpur Express way, Excellent Environment for Living, Business and Agriculture, High Iron Soil. Nawabpet (V), Chityala (M), Bhupalpally (D), Contact: 7675868777, 7207314277, info@amodagroup.com [HA-26811]

■ నెల్లూరుకు 20 కి.మీ. దూరంలో అన్ని పంటలకు అనుకూలమైన ఒరిజినల్ పట్టా 9 1/2 ఎకరాల భూమి అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 94904 26336. [N-1189491]

PLOT FOR SALE

■ Near Jagans College Layout Plot Sale 16.66 ankanam Low Price. Further Details Contact : 92467 70088. [NA-22225]

■ నెల్లూరు నగరంలో అన్ని సదుపాయాలతో తక్కువ రేట్లకే NUDA Approved విల్లా ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ సౌకర్యం గలదు. వివరాలకు సంప్రదించండి : 90007 31560. [NA-10318]

■ హరనాథపురం దగ్గర అగ్రికల్చర్ ఆఫీసు ప్రక్కన శ్రీ లక్ష్మీ సాయి అవెన్యూ గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో 30 అం॥, 25 అం॥, 15 అం॥ ప్లాట్లు అమ్మబడును. 63028 44319, 98497 99042. [NA-22221]

■ బుజబుజనెల్లూరు,వెముడుగుంట,కాకుటూరు, మహావీర్, కృష్ణవేణి, కామాక్షి మొదలగు అన్ని లేఅవుట్‌ల నందు ప్లాట్లు స్పాట్ క్యాష్ పద్ధతిలో ప్లాట్లు కొనబడును. సెల్: 88866 71444. [NA-5702]

■ నెల్లూరు, లక్ష్మీపురం, స్టోన్‌హౌస్‌పేట, సాయిబాబా గుడి దగ్గర 100 అంకణముల ప్లాటు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 99664 45282, 63006 25747. [NA-10824]

■ నెల్లూరు, పొదలకూరు రోడ్డు, కావేరి నగర్, అంజనీ గార్డెన్స్ నందు తూర్పు ఫేసింగ్ ప్లాట్లు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 94408 25851, 99593 38039. [NA-10807]

■ నెల్లూరు నుండి 9km దూరంలో జగదేవిపేట నందు మెయిన్‌రోడ్డుకి 36 అం॥ స్థలం 6 అం॥ ఫాంహౌస్ with స్విమ్మింగ్‌పూల్, ప్లే ఏరియా వసతులతో స్థలం అమ్మబడును. 70362 31356. [NA-22210]

■ నెల్లూరు - కొవ్వూరులో ఆర్ & బి గెస్ట్ హౌస్ ఎదురుగా శాంతి నగర్ 5వ రోడ్ లో 80 సెంట్లు స్థలము, అన్ని వసతులు గల స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర: 63028 93957 [P-1233584]

RE-WANTED

■ నెల్లూరు సిటీలో 15 అంకణముల నుండి 25 అంకణముల మధ్యలో ప్లాటు అమ్మదలచిన వారు సంప్రదించండి. సెల్: 63035 92530. [N-1189558]

TO-LET

■ Avialable for Rent 2nd Floor 200 sq feet in Ayush Dental Building, Ramalingapuam, Nellore. Contact: 90521 54399. [NA-5697]

■ Double Bedroom House with Car Parking, Lake View Colony 3rd Street, Podalakur Road Centre, Nellore. Further Details Contact : 95157 09939. [NA-5177]

■ నెల్లూరు రమేష్‌రెడ్డి నగర్ మెయిన్‌రోడ్డుకు దగ్గర 4 అంతస్తుల బిల్డింగ్ (10300 sft) హాస్పిటల్స్‌కు, అన్ని కమర్షియల్స్‌కు బాడుగకు కలదు. 83095 94994, 0861-2300666. [N-785343]

■ రాశి లేఅవుట్ సప్తగిరి కాలనీ యందు ఆఫీసులకు, గోడౌన్లకు అనుకూలముగా ఉన్న 2 బెడ్ రూమ్స్ గల ఇల్లు బాడుగకు కలదు. వివరాలకు సంప్రదించండి. సెల్: 94919 20795. [NA-5695]

■ నెల్లూరు, రామలింగాపురం, శ్రీ చైతన్య కాలేజీ దగ్గర డబుల్ బెడ్‌రూం, ఆఫీస్ రూమ్, కారు పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోరు బాడుగకు కలదు. సెల్: 98852 50692. [N-1189488]

■ ప్రగతినగర్ 8వ వీధి, మెయిన్ రోడ్డు, Med Plus మందుల షాపు వెనుక క్రింద మరియు పైన యుండు బాడుగకు కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్: 90301 56768. [N-785337]

■ హరనాథపురం 2వ వీధిలో 2 బెడ్‌రూమ్, & 1 బెడ్‌రూమ్ బాడుగకు కలదు. రత్నం, నారాయణ కాలేజీ, హైస్కూల్ దగ్గరలో అన్ని వసతులతో అద్దెకు కలదు. 90306 50916. [NA-22227]

■ దర్గామిట్ట యం.జి.మాల్ దగ్గర ఒక్కొక్క రూమ్ 600Sft గల 2 రూమ్స్ మొత్తంగాని, విడివిడిగాని ఆఫీసులకు / గోడౌన్స్‌లకు బాడుగకు కలదు. పార్కింగ్ కలదు. సంప్రదించండి.81065 84618. [NA-22166]

■ Trunk Road, Nellore Ram Raj show room ఎదురుగా main road Appartment double & bed room అన్నీ వసతులతో families కి మాత్రమే బాడుగ. 9704779973 . [C-785870]

SERVICES

■ బ్యూటీస్ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5167]

■ ఆంధ్రామీల్స్,కర్రీస్, టిఫిన్ మాస్టర్లు, అసిస్టెంట్లు, ఇండ్లలో, హాస్టళ్లలో వంటకు ఆడవాళ్ళు లేక భార్యాభర్తలు చెన్నై, హైదరాబాద్, బెంగుళూరుకు. జీతం: 15–30వేలు. రాజేంద్ర: 81213 32070. [NA-10590]

BUSINESS OFFER

■ India's most trusted Group's TATA AIA Life Insurance Offering Business Opportunity without Investment. Further Details Contact : 90141 43132. [NA-1580]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్.9310515624, 8800496710. [DA-37247]

■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034424384 [H-189201]

MARRIAGE SERVICES

■ రెడ్డివివాహాలను మంచిసర్వీస్‌తో సకాలంలో మీకు తగిన మ్యాచ్‌ని శ్రద్ధతో సెట్‌చేసే మీఆత్మీయ నేస్తం రెడ్డి మ్యారేజెస్. 1st, 2nd, ఆలస్య విదేశీ మ్యాచెస్ .రిజిస్ట్రేషన్ కోసం వాట్సాప్ : 6304826162. [HA-10800]

TOURS & TRAVELS

■ 1.కర్ణాటక,గోవాయాత్ర.9.7.23తేది,10 రోజులు, టికెట్ 16000/-, 2.కేరళ యాత్ర, 9.8.23తేది, 6 రోజులు, టికెట్ 9999/-. (Ac బస్సు, రూం, భోజనం). కె.వాసు, నెల్లూరు. 94913 40504. [NA-22223]

WANTED

■ Wanted Teachers for a reputed School. Salary is not a constraint for right person. Further Details Contact : 80748 97787. [NA-22200]

■ Wanted English Teacher to Teach From VI Class to X Class. Further Details Contact: 91829 89508, 97030 35003. [NA-22204]

■ Urgently Required Female Tele Callers for Bank Purpose in Nellore. Further Details Contact : 73960 97045. [NA-10826]

■ Wanted Teacher for Physical Science in Higher Sections. Salary is up to 20k. SAGE High School, Kakupalli. Further Details : 91105 72349, 93924 31909. [NA-10827]

■ Required Telecallers Female. Below 40 yrs. Qlf: Inter, Deg. Sal: 8k + Inc. Office Boy, Business , Personal , Home Loans & LAP. Cont: BSK Asso. NLR. 90148 89944. [N-1189425]

■ Wanted Female Telecallers for Banking Process. Nellore. Fixed Salary. 12,500 @ No Targets. Further Details Contact: 79979 21150. [N-1189490]

■ Require Female Candidate having Knowledge in MS Office & Tally to work in TradingCompany. Apply: pmsupplier1974 @gmail.com. Contact : 63054 85382. [N-785257]

■ Wanted Teachers to Teach 1st - Vth Classes. All subjects. English Fluency must. Cont: NOAH's EM School, Podalakur Road, Nellore. Cont: 91105 02560. [NA-2506]

■ Wanted Female Teachers to Teach IIIrd - VII th Classes. Sub: English, Maths, Science. Contact: Priyanka EM School, Mulapet, Nellore. 73826 04745 [NA-2507]

■ Wanted Teachers to Teach Vth - Xth Classes. Sub: English, Maths, P.S, N.S & Also PET. Contact Immediately. Further Details : 94402 66743. [NA-2507]

■ Wanted Boy (or) Female. Age: 25 yrs below to work in Ashok Dental Hospital, Back side RTC Bustand, Sodhan Nagar, Nellore-3. Contact : 88855 66243. [NA-22222]

■ Wanted Experienced Supervisor to Work in Quartz at Mamuduru. Computer Knowledge & Degree will be considered as Additional. P.Srinivas: 98660 86696. [NA-22226]

■ Wanted Lady Teachers for 1st Class to 6th Class English. City EM High School, Santhapeta, Nellore. Further Details Contact : 94405 73074 [NA-22218]

■ Wanted Lady PET, Physcis & Chemistry (IIT) for 6th to 9th. Contact: Sri Medha EM School, Pedda Bazar, Nellore-1. Cell: 93980 19296. [NA-22213]

■ Wanted 2 Teachers (F) for PS & 1 HS English Teacher with min 2 years Exp. SMMI EMH School. Venkateswarapuram. Contact : 93923 31472. [NA-11465]

■ **WANTED TEACHERS for Hindi, Maths, Social and PET Free Accommodation. Cont: 8639096944, 8142660770.** [C-785862]

■ **Wanted Graduate with Exp. 5-10 Years in Quartz Buying, Grading and Loading, Mob.: 9385431639.** [WB-12400]

■ WANTED TEACHERS: Maths, Phy, Bio (Higher) Pre-Primary in-charge. Attracative salary, Accommodation and Food. Contact: 77356 44121. [A-2611]

■ Wanted Service Engineers / Technicians. mechanical, Electrical, fitter, ITI, Diplomo, B.tech minimum 3 years Experience Contact: 9840044277, 9841112981 [P-1167023]

■ Digital Finserv Technologies Wanted Female - Telecallers for Personal Loans Process, No Targets. Fixed Salary + Incentives. Qualification: Any Graduate. Further Details Contact : 93816 66374. [NA-5690]

■ Wanted English, Maths, Hindi Teachers for Primary, Maths Teachers for High School, Music Teacher, Experienced Principal to work in a School at Vedayapalame, NLR-4. 99638 26419. [NA-5703]

■ Wanted Lady Accountant. Qlf: Any Degree with knowledge in Tally. Contact: Dr. Andal's Lakshmi Fertility Centre, Pogathota, Near s2 Cinema Theatre. Nellore. 99088 54316, 0861-2328914. [NA-2509]

■ Trad Inn firm Wanted Female Computer Operators for Trading Purpose. Qlf: B.Tech/ MCA. Salary : 20k. Timings: 8:30 am to 4pm. year of passed out 2020/2021/2022. Cont: 91771 68498. [N-1189426]

■ Wanted Residential P.E.T's, Wardens & Tutors to work at VBR Residential School, Dhanalaksmipuram, Nellore. Salary: 10k-15k with free food and Accomodation. Contact with Original Certificates. 81060 82922. [NA-137]

■ Data Entry Operators- 2 Posts (Degree with Computer Knowledge), Accountants - 2 posts (B.Com with 2 yrs Exp), Supervisors - 2 posts (Inter or Degree) for export company in Gudur, Goginenipuram. Male only. Good Salary. Contact: 97048 69923, 83099 10866. [NA-10316]

■ **WANTED PHYSICS OBJECTIVE FACULTY with 20 Yrs EXPERIENCE and CHEMISTRY INTERMEDIATE and EAMCET Faculty with 10 Yrs Experience. For more details Contact: VIZAG'S Jahnavi NEET ACADEMY Lawyerpet, Ongole. ✆ 94933 51234, 81214 12348.** [OA-930]

■ కావలి, కొవ్వూరు ప్రాంతాలలో అమెజాన్ కొరియర్స్ డెలివరి చేయుటకు యువకులు కావలెను. జీతం: 16వేలు. వివరాలకు సంప్రదించండి. సెల్: 90109 88928, 73964 33121. [NA-22207]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పని చేయడం కొరకు అనుభవం కలిగిన లేడి టెలి కాలర్స్ కావలెను. జీతం: 10000/- ఆపైన ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్:63027 58867. [NA-10806]

■ నెల్లూరు–బాలాజీ నగర్– **Honda City Car నకు డ్రైవర్ కావలెను, Experience: 7 years, Salary: 15,000/- Month, Please Call: 9966403879.** [T-1148663]

■ ఇంటిపని, వంటపని చేయుటకు ఏ బాదరబందీ లేని ఆడమనిషి బెంగుళూరు లో పనికై కావలెను Age: 35–40సం॥లు సంప్రదించండి. ఫోన్ : 9731274722. [H-796903]

■ Kotak Mahindra Bank (TW) లోన్స్ వసూలు చేయడం సొంత వాహనం కలిగిన యువకులు కావలెను. Interview's ఈరోజు మాత్రమే. Cell: 9885596666 [G-7209]

■ MS Pest Control లో పని చేయుటకు యువకులు కావలెను. జీతం: 10,000/-. వివరాలకు సంప్రదించండి : 77994 00001. [NA-11466]

■ 25 సం॥ ప్రముఖ కో–ఆపరేటివ్ బ్యాంకు, నెల్లూరు జిల్లా నందు పని చేయుటకు ఫీల్డ్ ఆఫీసర్లు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు కావలెను. అర్హత: 10th. 70934 00876, 83743 07772. [N-1189534]

■ SBI లైఫ్ ఇన్సూరెన్స్ కావలి బ్రాంచ్ నందు వర్క్ చేయుటకు డెవలప్‌మెంట్ మేనేజర్లు కావలెను. అర్హత: డిగ్రీ/పిజి. Age :25 సం॥, మంచి జీతం + అలవెన్స్. 70138 77969. [N-1189530]

■ ప్రముఖ VU TV సర్వీస్ సెంటర్‌లో వర్క్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ Male/ Female-1, TV టెక్నీషియన్ or హెల్పర్స్–3 కావలెను. మంచి జీతం. సెల్: 94947 53665. [N-1189531]

■ మా హాస్పిటల్ నందు పని చేయుటకు ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు కావలెను. వయస్సు 25 సంవత్సరాల లోపు. అర్హత: 10th or Inter, జీతం:9000/-. 95059 90009. [N-785341]

■ నెల్లూరు పొగతోటలోని ఇందిర దంత వైద్యశాలలో పని చేయుటకు లేడి స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. వివరాలకు సంప్రదించండి. సెల్:99853 86007, 0861-2330007. [N-785342]

■ నెల్లూరు టౌన్‌లో విద్యా సంస్థ నందు పని చేయుటకు Lady Office Staff / Lady Warden కావలెను. Qualification : Degree. సెల్: 98855 77455, 73308 28555. [NA-10323]

■ నెల్లూరులోని మా వాటర్ ప్యూరిఫైర్ ఏజెన్సీ నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన వాటర్ ప్యూరిఫైర్ టెక్నీషియన్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సెల్: 79899 74707. [NA-10825]

■ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో AP ఫైబర్ ఛానల్ నెం.93లో ప్రసారం అవుతున్న N3 TV ఛానల్‌లో యాడ్స్ సేకరణకు ఆసక్తి గల యువతీ/ మహిళలు కావలెను. జీతం/కమీషన్. 98851 84753. [NA-22228]

■ ఫెయిత్ డా॥రమణి BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా కావలెను. మధురా స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం 2వ వీధి, నెల్లూరు. 92464 65433. [NA-22194]

■ కరెంట్ బిల్ రీడర్స్ కావలెను. నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, వెంకటాచలంలో పని చేయుటకు కరెంట్ బిల్ రీడర్లు కావలెను. ఆకర్షణీయ జీతం. 79810 15102, 92471 52414. [NA-10320]

■ నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని ఆహా రెస్టారెంట్‌లో పని చేయుటకు అనుభవజ్ఞులైన కెప్టెన్, వెయిటర్స్ మరియు డెలివరి బాయ్ కావలెను. 85018 85078, 96182 62726. [NA-10321]

■ నెల్లూరు-2 ఉస్మాన్‌సాహెబ్‌పేట ఆంజనేయ విగ్రహంవీధిలో ఆడిటర్ ఆఫీసులో పనిచేయుటకు Tallyలో అనుభవం గల అకౌంటెంట్స్ కావలెను. సంప్ర: CH.వెంకటేశ్వర్లు. 98481 58684 [NA-114]

■ నెల్లూరు బోసుబొమ్మ దగ్గర గల RKT పెట్రోలు బంకులో నైట్ డ్యూటీకి యువకులు, డే డ్యూటీకి యువతి / యువకులు కావలెను. వివరాలకు సంప్రదించండి : 95501 8985. [NA-5691]

■ నెల్లూరు టౌన్‌లోను మరియు వంటపాళెంలోని ఆయిల్ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ. 10th Pass / Fail. సెల్: 99594 44086. [NA-22212]

■ సె॥ గార్డ్స్, సూ॥వై॥ ప్రకాశం జిల్లాలో డ్యూటీ చేయుటకు అర్జంట్‌గా కావలెను. జీ: 12,000, 14,000/- PF, ESI, ఫ్రీ రూం + భోజనం. Q: 10 + 12th ✆ 94902 48039, 94903 80213 [B-786369]

■ Hero స్పేర్స్ డిస్ట్రిబ్యూటర్ కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్, సిస్టమ్ ఆపరేటర్ మరియు డ్రైవర్ కావలెను. సంప్ర॥ ఐనమడుగు సెంటర్, నెల్లూరు. ✆ 91000 66732 [O-786115]

■ HDFC/ ICICI/ Kotak/ Axis వంటి ప్రైవేటు బ్యాంకులలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాలు కలవు. Age: 40 లోపు జీ: 21,500/- ప్రకాశం, నెల్లూరు జిల్లాలో సంప్ర: 7842751688 [G-785767]

■ ముత్తుకూరు స్రవంతి రెస్టారెంట్‌లో పనిచేయుటకు ఇండియన్ అసిస్టెంట్ జీతం : 18,000/-, కటింగ్ మాస్టర్ జీతం : 20,000/-కలదు. రూం + ఫుడ్ ఫ్రీ. ఫోన్ : 83099 15445, 94903 19998 [V-5920]

■ చెన్నై అసురన్ సోపు, డిటర్జెంట్ పౌడర్ అన్ని రకాల లిక్విడ్లను ఏ.పి.& తెలంగాణ వ్యాప్తంగా విక్రయించడానికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 73965 77077. [T-149]

■ నెల్లూరు జిల్లా సర్వేపల్లి దగ్గర పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గంటల డ్యూటీ, జీతం: 13,300/- ESI+PF కలదు. 82470 20948, 63097 37301 [L-799207]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీ/పు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్‌బాయ్స్, నర్సులు, వంటవారు.RMP. Dr. Q:5th- Degree, 10-30 వేలు జీతం, భోజనం+రూం ఫ్రీ, Hyd. 7993583999 [HA-308]

■ నెల్లూరు పట్టణంలో అర్జెంటుగా సెక్యూరిటీ గార్డులు మరియు టెలికాలర్స్ అమ్మాయిలు కావలెను, జీతం: సెక్యూరిటీ 12000/- అమ్మాయిలకు 13000/- ఫోన్ : 6300661014. [HA-222]

■ బ్యాంక్‌లలో (ఆఫీస్ వర్క్స్) పర్మినెంట్‌గా Q: 10th- డిగ్రీ జీ॥ 26,000/- కం॥ ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, అకౌంటెంట్స్, క్యాషియర్స్ @Ph: 8332809093 [H-781443]

■ షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, భార్యా-భర్తలు, డ్రైవర్స్,సాయి మందిరములో పూజారి కావలెను. ఫోన్ : 9391036931, 9246585901. [HA-11235]

■ లేపాక్షి హెల్త్ కేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం, జీ: 18K ఏజెంట్ కమీషన్. 6K ఫోన్ : 9840400073. [HA-294]

■ నెల్లూరులో ప్రముఖ పాలిటెక్నిక్ కాలేజీలో CSE, ECE, MEC, Civ మరియు Chemistry Subjects నందు Teaching Faculty కావలెను. Hostel Warden కావలెను. Lab Instructors కావలెను. సెల్: 99123 42089, 85006 63444. [N-785256]

■ నెల్లూరు, హైదరాబాద్, బెంగుళూరులోని NUDA Approval Plots / Appartments & Villas మార్కెటింగ్ చేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్లు, ఏజెంట్లు మరియు రిటైర్డ్ గవర్నమెంట్ Employees వెంటనే కావలెను. జీతం: 25,000 + కమీషన్. 98858 44445. [NA-10317]

■ ఏలూరు సమీపంలో కొత్తగా నిర్మించిన PLC ఆధారిత పామాయిల్ రిఫైనరీలో Fractionation / Bleacher & Deo-odouriser సెక్షన్ల నందు పనిచేయుటకు ITI / Intermediate / Diploma ఉత్తీర్ణతతో పాటు 2-5 సంవత్సరాల అనుభవం కలిగిన Operators కావలెను. సంప్ర: 76800 73028 [P-1167108]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకోనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.